క్లుప్తంగా

లైబ్రరీ ప్రారంభం



పుస్తకాలు అందిస్తున్న జగన్‌మోహన్‌రావు

గంభీరావుపేట: మండలంలోని గజసింగవరంలో కొండూరు రాధమ్మ మెమోరియల్ జెడ్పీ ఉన్నత పాఠశాలలో రూ.2లక్షలతో లైబ్రరీ ఏర్పాటు చేశారు. గజసింగవరంకు చెందిన కొండూరు జగన్‌మోహన్‌రావు తన సతీమణి విజయలక్ష్మీ జ్ఞాపకార్థం విజయలక్ష్మీ మెమోరియల్ లైబ్రరీని ఆయన చేతుల మీదుగా గురువారం ప్రారంభించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శీలం సోమయ్య, ఉపాధ్యాయులు శ్రీనివాస్‌రెడ్డి, రాంచంద్రం పాల్గొన్నారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ ఎల్లారెడ్డిపేట శాఖ తరపున జగన్‌మోహన్‌రావును సన్మానించారు.

విరాళాలు అందజేత

కోనరావుపేట: మండలంలోని సుద్దాల ప్రాథమిక, ఉన్నత పాఠశాలలకు పలువురు విరాళాలు అందజేశారు. గ్రామానికి చెందిన సింగిల్‌విండో వైస్‌చైర్మన్ కాశవేని మహేశ్ ఉన్నత పాఠశాలకు రూ. 25 వేలు, ప్రాథమిక పాఠశాలకు రూ.15 వేలు అందించారు. విద్యార్థులకు డ్రెస్‌కోడ్‌కు కచ్చకాయల మహేశ్ రూ.7వేలు అందించారు. పదో తరగతిలో టాపర్లకు టంటం రత్నమాల పేరిట వారి మనవళ్లు రూ. 6,500, మాజీ హెచ్‌ఎం రూ.3వేలు అందించారు. పాఠశాలకు మాజీ వార్డు సభ్యుడు కాశవేణి మహేశ్ రూ.5వేలు అందించారు. వీరిని ఘనంగా సన్మానించా రు. ఉప్పుల శంకర్, ఎరవెల్లి నాగరాజు, కచ్చకాయల ఎల్లయ్య, బాల్‌రెడ్డి, ఉప్పుల మంజుల, ఎరవెల్లి విజయ్ తదితరులు పాల్గొన్నారు.

ఇల్లంతకుంట: మండలంలోని వల్లంపట్ల గ్రామానికి చెందిన దాసరి రాజశేఖర్, హరీశ్, ఆర్మీ సోదరులు తమ సోదరుడు రమేశ్ జ్ఞాపకార్థం గ్రామంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలకు స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా రూ.5వేలను ప్రధానోపాధ్యాయుడు దూస గోవర్ధన్‌కు అందజేశారు. అనంతారంలోని వొల్లాల వెంకటేశంలోని జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులకు పెన్నులు బుక్స్ విరాళంగా అందజేశారు.

రేపు ఎల్లారెడ్డిపేట బంద్

ఎల్లారెడ్డిపేట: బంగ్లాదేశ్‌లో హిందువులపై దాడులు నిరసిస్తూ హిందూ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఈనెల 17న ఎల్లారెడ్డిపేట మండల బంద్‌కు పిలుపునిచ్చారు. సాయిబాబా ఆలయంలో గురువారం సమావేశమయ్యారు. బంద్‌కు వ్యాపారులు సహకరించాలని కోరారు. సమావేశంలో నాయకులు దుంపెన రమేశ్, మారవేని రంజిత్‌కుమార్, సంజీవరెడ్డి, సత్యంరెడ్డి, నంది నరేశ్, బుగ్గారెడ్డి, చకిలం మధు, రవి, గిరిధర్‌రెడ్డి, లక్ష్మారెడ్డి, రాంరెడ్డి, వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నియామకం

గంభీరావుపేట: ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట కమిటీ జిల్లా కమిటీ కన్వీనర్‌గా తుంగ శివరాజ్, ప్రతినిధులుగా గంభీరావుపేటకు చెందిన మల్యాల రాజవీర్, బండ రమేశ్‌లు నియమితులయ్యారు. సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును ఉపసంహరించుకునే వరకు ఉద్యమాలు చేయడమే లక్ష్యంగా కమిటీ పనిచేస్తుందని ప్రతినిధులు తెలిపారు.

సన్మానం



చేతన్‌ను సన్మానిస్తున్న నాయకులు

ఎల్లారెడ్డిపేట: మండలకేంద్రానికి చెందిన రాపెల్లి చేతన్ నీటిపారుదల శాఖలో ఏఈఈగా ప్రభుత్వ ఉద్యోగం సాధించగా గురువారం పలువురు ఘనంగా సన్మానించారు. చేతన్‌తో పాటు వారి కుటుంబ సభ్యులను సింగిల్‌విండో చైర్మన్ గుండారపు కృష్ణారెడ్డి, సెస్ డైరెక్టర్ కృష్ణహరి, నాగుల ప్రదీప్‌గౌడ్, కొడిమోజు దేవేందర్ శాలువాతో సత్కరించారు. పద్మశాలీ సంఘం ఆధ్వర్యంలో చేతన్‌ను సన్మానించారు. సంఘం సభ్యులు రాపెల్లి దేవాంతం, వనం రమేశ్, శంకర్, దాసు, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

పరామర్శ

కోనరావుపేట: మండలంలోని వట్టిమల్లలో బాధిత కుటుంబాలను ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ గురువారం పరామర్శించారు. గ్రామానికి చెందిన ధీటి రాములు, అక్కెనపల్లి శంకరవ్వ మృతిచెందగా బాధిత కుటుంబాలను పరామర్శించి మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు షేక్ ఫిరోజ్‌పాషా, కిసాన్‌సెల్ అధ్యక్షుడు కేతిరెడ్డి జగన్మోహన్‌రెడ్డి, జిల్లా నాయకుడు బైరగోని నందూగౌడ్ తదితరులున్నారు.

బహుమతులు అందజేత

ముస్తాబాద్: పదో తరగతిలో ప్రతిభచూపిన విద్యార్థులకు సైంటిస్టు ఆదిమలన్ బాబా బంగారు, వెండి పతకాలు అందజేశారు. మండలంలోని కొండాపూర్, గూడెం జెడ్పీ ఉన్నత పాఠశాలల్లో గురువారం విద్యార్థులకు మెడల్స్‌ను అందజేశారు. రెండు ప్రభుత్వ పాఠశాలల్లో ప్రతిభ చాటిన బొంద్యుల రేఖ, నాగెల్లి ఆలేఖ్య, యాస్మిన్, గూడెంలో సామ్రాట్, శివానికి పతకాలు అందించారు. చిగురు లక్ష్మణ్ జ్ఞాపకార్థం ఏటా విద్యార్థులను ప్రోత్సహించేలా పతకాలను అందిస్తున్నట్లు తెలిపారు. వెంక న్న, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.



వేములవాడ : వేములవాడ పట్టణంలో విద్యార్థుల ప్రదర్శనలు



తంగళ్లపల్లి: ఎంపీడీవో కార్యాలయంలో జెండా ఎగురవేస్తున్న ఆర్డీవో రమేశ్



సిరిసిల్ల అర్బన్: పంద్రాగస్టు వేడుకల్లో పాల్గొన్న ప్రజాప్రతినిధులు



వేములవాడఅర్బన్: స్వాతంత్య్ర సమరయోధుల వేషధారణలో విద్యార్థులు



వేములవాడ: మున్సిపాలిటీలో జెండా ఎగురవేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ మాధవి, తదితరులు



చందుర్తిలో జెండా ఆవిష్కరిస్తున్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

మురిసిన మువ్వన్నెల జెండా

సిరిసిల్ల, వేములవాడ నియోజకవర్గాల్లో స్వాతంత్య్ర దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ కార్యాలయాలు, కళాశాలలు, వివిధ పార్టీల కార్యాలయాలు, పంచాయతీలు, మున్సిపల్, వాణిజ్య సంఘాల కార్యాలయాల్లో జాతీయ జెండాను ఎగురవేశారు. జాతీయ నాయకుల వేషధారణలో విద్యార్థులు అలరించారు. దేశ స్వాతంత్య్రం కోసం ప్రాణాలర్పించిన మహనీయులను గుర్తు చేసుకున్నారు. వీధుల్లో జాతీయ జెండాలతో ర్యాలీలు తీశారు. వివిధ పోటీల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

– సాక్షి నెట్‌వర్క్



ఎల్లారెడ్డిపేట: కిషన్‌దాస్‌పేట ప్రభుత్వ పాఠశాలలో..



రుద్రంగి: వివిధ వేషధారణలో 'కృష్ణవేణి' విద్యార్థినులు



కోనరావుపేట: కొలనూర్‌లో విద్యార్థినుల ప్రదర్శనలు



ఇల్లంతకుంట: జెండా ఆవిష్కరిస్తున్న తహసీల్దార్ ఫారూఖ్



బోయినపల్లి: జెండావందనం చేస్తున్న జెడ్పీ సీఈవో వినోద్



గంభీరావుపేట: జెండా ఆవిష్కరిస్తున్న నాఫ్కాబ్ చైర్మన్ రవీందర్‌రావు



ముస్తాబాద్: సెస్ డైరెక్టర్ అంజిరెడ్డి, తదితరులు



సిరిసిల్ల క్రైమ్ : సర్దాపూర్ జెండా ఆవిష్కరిస్తున్న కమాండెంట్ శ్రీనివాసరావు



వేములవాడఅర్బన్: వేములవాడలో ర్యాలీతీస్తున్న విద్యార్థులు



వీర్నపల్లిలో ఇన్‌చార్జి తహసీల్దార్ మారుతి రెడ్డి..

కాంగ్రెస్ నాయకుల అత్యుత్సాహం

- ఎగురవేసిన జెండాను దించి జాతీయ గీతాలాపన



సిరిసిల్లటౌన్: జాతీయ జెండావిష్కరణలో నిబంధనలు పాటించకుండా కాంగ్రెస్ నేతలు జెండా ఆవిష్కరించారు. స్వయంగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ చేతుల మీదుగా జరిగిన జెండావిష్కరణ కార్యక్రమం విమర్శలకు దారితీసింది. వివరాల్లోకి వెళితే.. సిరిసిల్లలోని విద్యానగర్‌లో గురువారం ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ చేతుల మీదుగా జెండా విష్కరణ కార్యక్రమం నిర్వహించారు. జెండాను పైకి ఎగురవేసి జాతీయ గీతాలాపన చేస్తున్న సమయంలోనే జెండాను కిందికి దించారు. అప్పటికే జాతీయగీతం ఆలపించడం సగం కాగా రెండోసారి జాతీయ జెండాను ఎగురవేసి మరోసారి జనగణమన ఆలపించారు. జెండాను ఎగురవేసే క్రమంలో ముడిసరిగా వేయకపోవడం, జెండా ఎగురవేయడం పూర్తయ్యాక జాతీయ గీతాలాపన చేయకుండా ఇష్టానుసారంగా వ్యవహరించడం విమర్శలకు తావిస్తోంది.

తల్లిదండ్రుల పేరుతో స్కాలర్‌షిప్స్ అందజేత



తంగళ్లపల్లి: మండలంలోని జిల్లెల్ల ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు పాఠశాల పూర్వ విద్యార్థి అమెరికాలో స్థిరపడిన సుతారి హరికృష్ణ తన తల్లిదండ్రులు సుతారి మల్లయ్య లక్ష్మీ పేరుతో స్కాలర్‌షిప్ అందజేశారు. ఈ సందర్భంగా 2023–24 విద్యా సంవత్సరంలో ప్రథమ స్థానంలో నిలిచిన ఈ.నేహకు రూ.10 వేలు, రెండో స్థానంలో ఈ.శ్రీజ, ఎస్‌కే.ముస్తఫాకు రూ.5వేల చొప్పున అందజేశారు. పూర్వ విద్యార్థులు రాచకొండ సతీశ్, సంతోష్‌లు 165 మంది విద్యార్థులకు స్టీల్ బాటిల్స్ అందించారు. ఇట్టిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి పదో తరగతి విద్యార్థులకు పరీక్షా సామగ్రి అందించారు. రిటైర్డ్ ఉపాధ్యాయులు మురళీధర్, సురభి రామారావు, మాజీ సర్పంచ్ మాట్ల మధు, ఇట్టిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, తుపాకుల సత్తయ్య, ఉపాధ్యాయులు రాజేశ్వరరావు, రమేశ్, విక్రమ్, లక్ష్మారెడ్డి, శ్రీనివాస్, శారద, పద్మ, శైలజ, శిరీష, సమత, నీరజ, సాయి, ప్రణీత్, సంతోష్, విద్యార్థులు పాల్గొన్నారు.

ఉత్తమ సేవలకు గుర్తింపు

ఎల్లారెడ్డిపేట: : స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా మండలంలో పలు విభాగాల్లో ఉత్తమ సేవలందించిన ఏడుగురికి గురువారం కలెక్టరేట్‌లో అవార్డులు అందుకున్నారు. ఎల్లారెడ్డిపేట సర్కిల్ సీఐ శ్రీ నివాస్‌గౌడ్, ఎస్సై రమాకాంత్, కానిస్టేబుల్ సతీశ్, ఎంపీవో రాజు, టెక్నికల్ అసిస్టెంట్ రాజు, ఫీల్డ్ అసిస్టెంట్ నర్సింలు, ప్రముఖ వైద్యులు జి. సత్యనారాయణస్వామికి ప్రభుత్వవిప్ ఆది శ్రీ నివాస్ ప్రశంసాపత్రాలు అందించారు. భవిష్యత్తులో మరిన్నిసేవలు అందించి మండలానికి మంచిపేరు తీసుకురావాలన్నారు. ప్రశంసాపత్రాలు అందుకున్న వారిని బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, సింగిల్‌విండో చైర్మన్ కృష్ణారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు నర్సయ్య అభినందించారు.

వాటర్‌ప్లాంట్ వితరణ



వేములవాడఅర్బన్: వేములవాడ మున్సిపల్ పరిధి తిప్పాపూర్ జెడ్పీ ఉన్నత పాఠశాలకు విద్యార్థుల కోసం ప్యూరిఫైడ్ వాటర్ ప్లాంట్‌ను కాత్రోజి నాగమణి, అశోక్ శ్రీరామ వాటర్ ప్లాంట్ తిప్పాపూర్ ఆధ్వర్యంలో గురువారం అందజేశారు. అశోక్, బొజ్జ కనుకయ్య, ప్రధానోపాధ్యాయుడు తిరుపతి, ఉపాధ్యాయులు భాస్కర్, శ్రీనివాస్, పద్మ, అంజయ్య, త్రివేణి, రమ తదితరులు పాల్గొన్నారు.



కోనరావుపేట: మండలంలోని మామిడిపల్లి - నిజామాబాద్ గ్రామాల మధ్య మూలవాగుపై ఉన్న కాజ్‌వే ఇటీవల కురిసిన వర్షాలకు మళ్లీ కొట్టుకుపోయింది. పైపులు తేలి వాహనాలు వెళ్లేందుకు వీలులేకుండా తయారైంది. ఇరుగ్రామాల ప్రజలు రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలి. - నంద్యాడపు సాగర్, మామిడిపల్లి

సమస్య పరిష్కారానికి సంప్రదించాల్సిన అధికారి
శాంతయ్య డీఈ, రోడ్లు భవనాల శాఖ, ఫోన్‌నెం. 9440818424

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 9705346626

వేములవాడ సమాచారం



వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామి సన్నిధిలో శ్రావణమాసం సందర్భంగా గురువారం భక్తుల రద్దీ కొనసాగింది. సాయంత్రం 5 గంటల వరకు వసతి గదుల సమాచారం.

కాంప్లెక్స్ పేరు	ఖాళీల సంఖ్య	అద్దె రూ.
అమ్మవారి కాంప్లెక్స్	02	1,680
భీమేశ్వర సదన్ ఏసీ	18	1,344
భీమేశ్వర సదన్ సూట్స్	0	1,680
భీమేశ్వర గెస్ట్‌హౌస్	0	2,800
నందీశ్వర కాంప్లెక్స్ ఏసీ	08	1,008
నందీశ్వర్ నాన్‌ఏసీ	10	560
నందీశ్వర సూట్స్	03	2,800
లక్ష్మీగణపతి కాంప్లెక్స్	04	448
పార్వతీపురం స్పెషల్	06	672
పార్వతీపురం సాధారణ	07	336

– వేములవాడ

కార్యవర్గం ఎన్నిక

సిరిసిల్ల అర్బన్: ఎస్సీవర్గీకరణ వ్యతిరేక పోరాట కమిటీ నూతన కార్యవర్గాన్ని గురువారం ఎన్నుకున్నట్లు మాల కులస్తులు తెలిపారు. జిల్లా కన్వీనర్‌గా తుంగ శివరాజ్, కో కన్వీనర్లుగా సత్యం, యాదగిరి, బూర యాదగిరి, బొల్లం గణేశ్ ను ఎ న్నుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా క న్వీనర్ మాట్లాడారు. ఎస్సీకులాన్ని ఏబీసీడీలుగా వ ర్గీకరించడంద్వారా అన్యాయం జరుగుతుందని ఆయన వాపోయారు.

వేములవాడ: వేములవాడ పెయింటర్స్ అసోసియేషన్ నూతన కారవర్గం గురువారం ఎన్నుకున్నారు. అనంతరం జాతీయ జెండాను ఎగురవేశారు. అధ్యక్షుడిగా చంద్రగిరి అంజి, ఉపాధ్యక్షుడిగా కడపల పర్శరాములు, ప్రధాన కార్యదర్శిగా బండి శివ, కోశాధికారిగా కందూరి సత్యలింగం, కార్యదర్శులుగా చంద్రలింగం, సుంకపాక శ్రీను, డి.కిరణ్, లాల బాబు, సహాయ కార్యదర్శిగా మేడిపల్లి రవి, ప్రచార కార్యదర్శిగా ఆరెంద చింటు, కార్యవర్గ సభ్యులుగా హరీశ్, శంకర్, లక్ష్మణ్, రామస్వామి, నాగేశ్, గౌరవాధ్యక్షులుగా గంగారాం, ముఖ్య సలహాదారులుగా శ్రీనివాస్‌గౌడ్‌లను ఎన్నుకున్నారు.

కోనరావుపేట: మండలంలోని నిమ్మపల్లిలో అంబేడ్కర్ ఎస్సీ మాల కుల సంఘం అధ్యక్షుడిగా తుమ్మల శ్రీనివాస్ ఎన్నికయ్యారు. నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షుడిగా బండ స్వామి, కోశాధికారిగా కోటేశ్, పెద్ద మనుషులుగా మ్యాదరి మధుకర్, బండెల విజయ్, కమ్మరి రాజు, శేఖర్, కోడిపాల గంగాధర్ ఎన్నికయ్యారు.

మద్యం పట్టివేత

గంభీరావుపేట: మండలకేంద్రంలో పంద్రాగస్టు రోజు బెల్టు దుకాణంలో విక్రయిస్తున్న మద్యం బాటిళ్లను పట్టుకొని పోలీస్‌స్టేషన్‌కు తరలించినట్లు ఎస్సై రామ్మోహన్ తెలిపారు. సుమారు రూ.32వేల విలువైన మద్యం బాటిళ్లను పట్టుకొని ఈరవేని రాజయ్య, శ్రీనివాస్‌పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.